మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




## ఎగిసి..పడి

**మార్కెట్‌కు 'హెవీ' దెబ్బ**

లాభాల స్వీకరణలో ఇన్వెస్టర్లు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఎస్బీఐ షేర్లు భారీగా పతనం

›8 సెన్సెక్స్ 1,053 పాయింట్లు డౌన్


బుధవారం WEDNESDAY 24.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 + 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 229 ‖ వెల (Price) రూ.6.50

చతుర్దశి

బుధవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-06. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి రాత్రి 9-18 వరకు. నక్షత్రం: పునర్వసు పూర్తి. వర్జ్యం: రాత్రి 7-22 నుంచి రాత్రి 9-05 వరకు. రాహుకాలం: పగలు 12-28 నుంచి పగలు 1-52 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-05 నుంచి పగలు 12-50 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-41 నుంచి మర్నాడు ఉదయం 7-24 వరకు. శ్రవణం కార్తె రాత్రి 10-31 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## విద్యా కమిటీల ఎన్నికకు బ్రేక్

- 29న జరగాల్సిన ఎన్నికలను రద్దు చేసిన విద్యాశాఖ
- పరీక్షల సమయంలో ఎన్నికలపై టీచర్ల అభ్యంతరం
- చివరకు నిర్వహణపై వెనక్కి తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన ›6

నమస్తే ఎఫెక్ట్

## చందన చెరువు శిఖంలో కబ్జాల తొలగింపు

- నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది
- చెరువు శిఖంలో సూచిక బోర్డులు ఏర్పాటు
- నర్సరీలు, మరికొన్ని ఆక్రమణల తొలగింపునకు సమయమిచ్చాం: తాసిల్దార్ మాధవీరెడ్డి ›6



## రంగసముద్రంపై సీఎంవోకు ఫిర్యాదు

- రియల్టర్ల ఆక్రమణలపై గిరికొత్తపల్లి ఆందోళన ›6
- చెరువు దీనావస్థపై రైతుల అలుపెరగని పోరాటం



## రైతుబంధు రాలేదన్నోళ్లను చెప్పుతో కొట్టండి

**రైతులపై నోరు పారేసుకున్న కోమటిరెడ్డి**

- మీడియాతో మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు
- రెండెకరాల లోపు వారికే రైతుబంధు సాయం జమ
- తమకింకా సాయం అందలేదంటున్న అనేకమంది
- కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై రైతుల ఆగ్రహం
- ఫిబ్రవరి నుంచి 200 యూనిట్ల ఉచిత కరెంటు
- వంద రోజుల్లో హామీలన్నీ అమలుచేస్తాం: కోమటిరెడ్డి

హైదరాబాద్, జనవరి 23 (నమస్తే తెలంగాణ): 'రైతుబంధు పడలేదన్న వారిని చెప్పుతో కొట్టండి' అంటూ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇంకా రైతుబంధు పడలేదని రైతులు అడుగుతున్నారు' అని ఓ విలేకరి అడగ్గా 'రైతుబంధు పడలేదన్న వారిని చెప్పుతో కొట్టండి' అని అన్నారు. మంత్రి వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుబంధు పడలేదని ప్రశ్నిస్తే చెప్పుతో కొట్టాలంటారా? అని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే ప్రశ్నించొద్దా? అని నిలదీస్తున్నారు. గ్రామాల్లో రైతులు రైతుబంధు కోసం ఎదురు చూస్తున్నారు. రైతుబంధు పడలేదని చాలాచోట్ల రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఇప్పుడు మంత్రి రైతులను చెప్పుతో కొట్టాలని చెప్పినట్టేనా? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. నిరుడు డిసెంబర్ 9వ తేదీన అర్భాటంగా ప్రారంభించిన రైతుబంధు పెట్టుబడి సాయం పంపిణీ నెలన్నర రోజులు గడిచినా ఇంకా రెండు ఎకరాల వరకు భూమి ఉన్నవారికి కూడా పూర్తిగా పంపిణీ చేయలేదు. దీనిపై ప్రశ్నిస్తే మంత్రి నోటికొచ్చినట్టు మాట్లాడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం అమలు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ ›2వ పేజీలో

# యూరియా పరేషాన్

**గంటల తరబడి క్యూలో నిరీక్షిస్తున్న రైతులు.. ఒక్కొక్కరికి రెండు బస్తాలే లిమిట్**



*జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి ప్రాథమిక సహకార సంఘం వద్ద మంగళవారం ఉదయం నుంచే రైతులు యూరియా కోసం పడిగాపులు పడ్డారు. ఎరువుల సరఫరా తక్కువగా ఉన్నందున తలా 2 బస్తాల యూరియా మాత్రమే ఇస్తామనడంతో సుమారు 200మంది రైతులు గంటల తరబడి వేచి చూశారు.*

*రాష్ట్రంలో ఎరువుల పరేషాన్ మళ్లీ మొదలైంది. యూరియా కోసంరైతు బారులు తీరకతప్పని పరిస్థితి నెలకొన్నది. సరిపడినంత యూరియా లేదని, ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. దానికోసమూ గంటల తరబడి వేచిచూడక తప్పడం లేదు. లేదంటే ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సి వస్తున్నది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలిస్తామంటూ స్పష్టంచేసింది. ప్రోత్సాహకాల మోజులో వత్తిళ్లకు తలొగ్గిన రాష్ట్రం ఉన్న కోటాలోనే సర్దుకు పోయేందుకు సిద్ధమైంది.*

మల్యాల, జనవరి 23: రైతులకు యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు.. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు హయాంలో పునరావృతం అవుతున్నాయి. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద మంగళవారం యూరియా కోసం రైతన్నలు బారులుతీరిన దృశ్యమే ఇందుకు నిదర్శనం.




యూరియా బస్తాల కోసం కార్యాలయం ఎదుట రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్నది. మల్యాల మండల వ్యాప్తంగా వరద కాలువకు ఇటీవల ఎస్సారెస్పీ నుంచి నీళ్లు వదలడంతో వరి ఎక్కువగా సాగు చేశారు. మొదటి దశలో యూరియా చల్లుకునేందుకు రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం సుమారు 200 మంది రైతులు నిరీక్షించారు. అధికారులు ఈ సంఘానికి 450 బస్తాలు పంపించగా.. ప్రతీ రైతుకు 2 బస్తాల చొప్పున పంపిణీ చేశారు. మరికొందరు ›2వ పేజీలో

## కేంద్రం కోత రాష్ట్రం వంత

- రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం
- రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు
- ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు: కేంద్రం
- సబ్సిడీ భారం తగ్గించుకునేందుకేనంటూ విమర్శలు
- ఒత్తిడికి తలొగ్గిన రాష్ట్రం.. రైతులపై తీవ్ర ప్రభావం

హైదరాబాద్, జనవరి 23 (నమస్తే తెలంగాణ): పంటల సాగులో యూరియాతోపాటు ఇతర రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా కేంద్రం తన చర్యలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. సేంద్రియ ఎరువుల ›2వ పేజీలో



## కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న

- బీహార్ మాజీ సీఎంకు అత్యున్నత పురస్కారం
- శత జయంతి సందర్భంగా కేంద్రం ప్రకటన
- రెండుసార్లు సీఎంగా పనిచేసిన 'జననాయక్'
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి
- బీహార్‌లో ఓబీసీ రాజకీయాలకు మూలం

న్యూఢిల్లీ/పాట్నా, జనవరి 23: బీహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్(1924-1988)కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శత జయంతి వేళ దేశ అత్యున్నత పురస్కారానికి ఆయనను ఎంపిక చేసినట్టు మంగళవారం రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటనలో వెల్లడించింది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం కర్పూరీ ఠాకూర్ చేసిన కృషికి గుర్తుగా ఆయనకు ఆ పురస్కారం ఇస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొన్నది. 1970వ దశకంలో రెండు సార్లు బీహార్ సీఎంగా పనిచేసిన కర్పూరీ ఠాకూర్.. జననాయక్(జననేత)గా గుర్తింపుపొందారు. రాజకీయంగా అగ్రకులాలు ఆధిపత్యం వహించే బీహార్‌లో ఓబీసీల రాజకీయాలకు ఆయన నాందిపలికారు. మొదటిసారిగా రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన కాంగ్రెస్సేతర సోషలిస్టు నాయకుడు కూడా కర్పూరి ఠాకూరే కావడం విశేషం. భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతల్లో ఠాకూర్ 49వ వ్యక్తి. చివరిసారిగా కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి, దివంగత ప్రణబ్ ముఖర్జీకి ›7వ పేజీలో



›7

### విదేశీ విద్యార్థుల వీసాలపై 2 ఏండ్లు పరిమితి

- స్టడీ వీసాలు 35 శాతం కోత
- కెనడా సర్కారు కీలక నిర్ణయం
- భారత విద్యార్థులపై ప్రభావం











## సముద్రపు నాచుతో సంపద

**ఉప్పు నీటితో స్పైరునిలా పౌడర్**

- అధిక పోషకాలు ఉండటంతో ప్రాధాన్యం.. దేశ, విదేశాల్లో మంచి డిమాండ్
- పాలమూరు వాసి ప్రయోగాత్మక సేద్యం.. నీటి తొట్టెల్లో ఆల్గే పౌడర్ ఉత్పత్తి

వనపర్తి, జనవరి 23 (నమస్తే తెలంగాణ): సముద్రపు నాచుతో సంపద సృష్టించవచ్చని నిరూపించారు వనపర్తి జిల్లాలోని వీపనగండ్ల మండలం తూంకుంటకు చెందిన వీ మదన్ మోహన్‌రావు. సముద్రం నీటితో స్పైరునిలా పౌడర్‌ను తయారు చేసి దేశ విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అమెరికా, యూరప్ వంటి దేశాల్లో ఈ పౌడర్‌కు మంచి డిమాండ్ ఉన్నట్టు చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ వరకు చదువున్న మదన్‌మోహన్ కొంతకాలం ప్రభుత్వ ఉద్యోగం చేసి స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. వీరి కుటుంబానికి 40 ఎకరాల పొలం ఉండటంతో కొంతకాలం వ్యవసాయం చేశారు. నాలుగేండ్ల క్రితం ఏదైనా కొత్తగా చేయాలన్న ఆలోచనగో వాణిజ్యపరంగా లాభదాయకమైన రంగంవైపు అడుగులు వేశారు. శాస్త్రవేత్తల సూచనలు, సొంతంగా పరిశోధనలు చేసి స్పైరునిలా పౌడర్ తయారీ ఫాం ఏర్పాటు చేశారు.

**సముద్రం నీటితో తయారీ..**

సముద్రపు నీటిని నిల్వచేసినప్పుడు ఏర్పడే నాచుతో తయారయ్యే స్పైరునిలా ఫాంను గత ఏడాది రెండెకరాల పొలంలో ఏర్పాటు చేశాడు. ప్లాస్టిక్ కవర్ సాయంతో ఒక్కో ట్యాంక్‌లో 77 వేల ›2వ పేజీలో

## లోక్‌సభ ఎన్నికల కోసం వసూళ్లు

- కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ మంత్రి అవినీతి బాగోతం
- తిమ్మపురపై ఈడీకి ఫిర్యాదు చేసిన ఆర్టీఐ కార్యకర్త

బెంగళూరు, జనవరి 23: వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడంటూ కర్ణాటక ఎక్సైజ్ శాఖ మంత్రి, కాంగ్రెస్ నేత ఆర్‌బీ తిమ్మపురపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఒక ఫిర్యాదు అందింది. సమాచార హక్కుల కార్యకర్త దినేశ్ కల్లహళ్లి ఈ ఫిర్యాదు చేసినట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి.




మంత్రి తిమ్మపుర అవినీతి అక్రమాలను నిలువరించాలని, అతని అక్రమ వసూళ్లను అరికట్టాలని దినేశ్ తన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు, తొమ్మిది మంది ఎస్పీలు, 13 మంది డీవైఎస్పీలు, 20 మంది ఇన్‌స్పెక్టర్ల ద్వారా మంత్రి తిమ్మపుర రూ.18 కోట్ల వరకు వసూలు చేశాడని ఆరోపించారు. బెంగళూరు శివార్లలోని పోలీస్‌స్టేషన్లలో గత మూడున్నరేండ్లుగా విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ల స్థానంలోకి బదిలీని కోరుతున్న ఇన్‌స్పెక్టర్ల నుంచి రూ.50 లక్షల వరకు లంచం వసూలు చేశారని పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ల బదిలీల జాబితా ప్రస్తుతం సీఎం వద్ద ఉన్నదని తెలిపారు.

## వన్ వెహికిల్ ..వన్ ఫాస్టాగ్

- వాహనాల ఫాస్టాగ్‌కు ఇక కేవైసీ తప్పనిసరి ›2
- లేకపోతే.. జనవరి 31 తర్వాత అకౌంట్ బ్లాక్
- మార్చి నుంచి జీపీఎస్ విధానంలో టోల్ వసూలు
- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటన

### • నిర్లక్ష్యానికి వేలాడిన కోడి



*గుమ్మంలో కోడిని చూస్తే.. అదేదో సినిమా సన్నివేశం గుర్తొస్తుందా? కానీ ఇది అలాంటిది కాదు. తన ఇంట్లోని కోడిని వీధికుక్కలు చంపేశాయని, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే కుక్కల దాడులు ఎక్కువయ్యాయని కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన అజీజొద్దీన్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపాడు. అధికారులు స్పందించకపోవడంతో చచ్చిన కోడిని ఇలా కమిషనర్ ఆఫీసు గుమ్మానికి వేలాడదీశాడు.*